ప్రజాశక్తి

ఆదివారం 3 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

వ్యాపారులకు 'స్మార్ట్' షాక్

• అధిక విద్యుత్ బిల్లులతో అప్పులపాలు • వ్యాపారాలు మూసివేసే పరిస్థితి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

విద్యుత్ స్మార్ట్‌మీటర్లతో వ్యాపారులు బెంబేలెత్తిపోతున్నారు. ఎప్పుడూ లేని విధంగా రూ.వేలల్లో విద్యుత్ బిల్లులు వస్తుండటంతో షాక్‌కు గురవుతున్నారు. అసలే పెరిగిన విద్యుత్ ఛార్జీలతో అల్లాడుతున్న వ్యాపారులు స్మార్ట్‌మీటర్లు బిగించిన తరువాత వస్తున్న విద్యుత్ బిల్లులు చెల్లించలేక అప్పుల పాలవుతున్నారు. వ్యాపారాలు మూసుకోవాల్సిందేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తొలుత ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్నామంటూ చెప్పిన ప్రభుత్వం నెమ్మదిగా వ్యాపార సముదాయాలకు కూడా ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లను బిగించింది. ఆ తరువాత ప్రతి ఇంటికీ స్మార్ట్‌మీటర్‌ను బిగించేందుకు సిద్ధమవుతుంది. స్మార్ట్‌మీటర్లు బిగిస్తే రీఛార్జి పరిమితి ముగిసిన వెంటనే సరఫరా నిలిపిపోతుందనే ప్రచారం వినియోగదారులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. వ్యాపారుల పరిస్థితే ఇలా ఉన్నప్పుడు రాబోయే రోజుల్లో ఇక ఇళ్లు, రైతుల మోటార్లకు ఇదే స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రభుత్వానికి ప్రజల నుంచి పూర్తి వ్యతిరేకత రానుంది. ప్రస్తుతం గుడ్లవల్లేరు మండలంలో 1250 స్మార్ట్‌మీటర్లను బిగించారు. ఈ స్మార్ట్ మీటర్లు బిగించాక ప్రతి నెలా బిల్లులు రెట్టింపు వస్తున్నాయి. ప్రతి నెలా వాడే విద్యుత్ వాడకంలో తేడా లేకపోయినా ఎందుకు బిల్లులు పెరుగుతున్నాయో అర్థం కావడంలేదు. అడ్డగోలుగా వస్తున్న విద్యుత్ బిల్లులతో వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేమంటే అధికారులు, సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. ఒక నెల రూ.5 వేలకు పైబడి వస్తే మరొక నెల రూ.9 వేలకు పైబడి బిల్లు వస్తుంది. మరొక నెల రూ.25 వేలకు పైగా పెరిగిపోతుంటే వ్యాపారాలు నిర్వహించలేక అప్పుల పాలవుతున్నారు. ప్రస్తుతం విద్యుత్ వాడకాన్ని యూనిట్లలో లెక్క గట్టి వినియోగదారులకు బిల్లులు జారీ చేస్తే ఆ బిల్లు మొత్తాన్ని గడువు లోపు చెల్లించేవారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటైన తరువాత డబ్బులు ముందుగా చెల్లిస్తేనే విద్యుత్ సరఫరా అవుతుందన్న ప్రచారంతో వినియోగదారులు బెంబేలెత్తిపోయారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా స్మార్ట్ మీటర్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. త్వరలో అన్ని రకాల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లను అమర్చేందుకు నిర్ణయం తీసుకుంది. ముందస్తుగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు (మిగతా 2లో)



ELECTRICITY BILL CUM NOTICE
(As Per APERC REG.NO.5 of 2004)

CIRCLE	KRISHNA
BILL DATE	02-07-25 11:47
BILL NUMBER	310
	CH S MURTHY
USC NO	612221000633
SECTION	KONTHAVARA
DISTRIBUTION	10 GUDLAVA
SBM ID	D6122AU-T0701
MACHINE CODE	NA
DTR Code	301122230010
METER NO	0
Meter Seals	NS-Manual
Bill Method	10.25HP
CONTRACTED LOAD	10.25HP
CONNECTED LOAD	0
PURPOSE OF SUPPLY	INDUSTRIAL
CATEGORY DESC	PH :3
CAT:3 SUB CAT:0	

	PRESENT	PREVIOUS
MTR STATUS	01	01
KWH	418	97
KVAH	3970	824
SOLAR	0	0
BILLING PERIOD	Jun 25	Jul 25

OLD MTR KWH	0
OLD MTR KVAH	0
PEAK/OFFPEAK UNITS	0/0
BILLED UNITS	321 Kwh/3146 Kvah
AVERAGE UNITS	739
SOLAR EXPORT UNITS	0
NET UNITS	0
Bill Type	KVAH BILLING
Metering Type	LT SIDE
RECORDED M.D : 11.00kVA	MF :1.00
BILLED M.D :11.00 kVA	PF :0.10
MIN/ENERGY CHRGS	21078.20
TOD Charges	0.00
FIXED CHARGES	825.00
CUSTOMER CHARGES	63.00
ELECTRICITY DUTY	321.00
INTEREST ON ED	0.00
SURCHARGE	0.00
GRID CHARGES	0.00
SHORT FALL/PMSG	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (36/36)	173.82
FPPCA Charges (11/22)	371.29
FPPCA Charges (07/23)	196.77
FPPCA Charges (05/25)	465.20
Loss/Gain (+/-)	-0.28
GOVT SUBSIDY	0.00
BILL AMT	23494.00
ARREARS	0.00
TOTAL DUE	23494.00
AGL Demand	0.00
ACD Amount	0.00
DueDate/Arr.Pending	17/Jul/2025
DISCONNECTION DATE	02/Aug/2025

పిండిమర వ్యాపారికి వచ్చిన విద్యుత్ బిల్లు

నేడు అచ్యుతానందన్ సంస్మరణ సభ

ప్రజాశక్తి-విజయవాడ: కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్‌బ్యూరో పూర్వ సభ్యులు వి.ఎస్.అచ్యుతానందన్ సంస్మరణ సభ 3వ తేదీ ఆదివారం నిర్వహించనున్నారు. విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటలకు జరిగే సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారని, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ముఖ్య వక్తగా పాల్గొంటారని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సందేశం ఇస్తారని నిర్వాహకులు తెలిపారు.

నిలకడగా వరద ప్రవాహం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతుంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టు నుంచి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్న క్రమంలో 12 అడుగుల మేర ప్రకాశం బ్యారేజీ వద్ద నీటిమట్టం కొనసాగుతుంఎతీ. ఎగువ నుంచి వస్తున్న వరద నీటిని వచ్చినట్లుగా దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజీ ఇన్‌ఫ్లో 2,07,604 క్యూసెక్కులు ఉండగా అవుట్ ఫ్లో 1,89,625 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. డెల్టా కాలువల ద్వారా 17,979 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. బ్యారేజీ 70 గేట్లలో ఐదు గేట్లను ఐదు అడుగులు, 65 గేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి వరద నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. కృష్ణానదికి వరద ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంత ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, జిల్లా రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ యంత్రాంగం హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకారావు

బోధనేతర కార్యక్రమాలు రద్దు చేయాలి

ఫ్యాప్టో ఆధ్వర్యాన మచిలీపట్నంలో ఉపాధ్యాయుల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో ఛైర్మన్ అంబటిపూడి సుబ్రమణ్యం, జనరల్ సెక్రటరీ కె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పెంచాలని చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు ఇప్పటివరకు అందించలేదన్నారు. ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేయకుండా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు సాయంత్రం 4 నుంచి 5 వరకు విద్యాశక్తి కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఉపాధ్యాయులను ఒత్తిడి చేయడం దారుణమన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనా బాధ్యతలకే పరిమితం చేసి విద్యా ప్రమాణాల మెరుగుదలకు అనుకూలమైన విధానాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. పి-4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయరాదన్నారు. నూతనంగా అప్ గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలన్నారు. 72, 73, 74 జీవోలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న అంతర్ జిల్లాల బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షౌకత్ హుస్సేన్ మాట్లాడుతూ పాఠశాలల్లో (మిగతా 2లో)

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం

గడ్కరీకి స్వాగతం పలుకున్న ఎంపి శివనాథ్

ప్రజాశక్తి-గన్నవరం, విజయవాడ సిటీ

రోడ్డు రవాణా, రహదారుల శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శనివారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. అమరావతిలో పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం గన్నవరం చేరుకున్న కేంద్ర మంత్రికి బందరు, విజయవాడ, గుంటూరు ఎంపిలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఎయిర్‌పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, గుడివాడ ఆర్‌డిఒ జి.బాలసుబ్రమణ్యం ఇతర ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి తిరిగి రాత్రి పది గంటలకు ప్రత్యేక విమానంలో నాగపూర్ వెళ్లారు.

దుర్గమ్మను దర్శించుకున్న గడ్కరి

నితిన్ గడ్కరీ దంపతులు ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్రంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ఆయన అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. గడ్కరీకి ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆశీస్సులు అందించగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు సిఎం రమేష్, టి.కృష్ణ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, బిసి జనార్ధన్‌రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ'తో రైతులకు భరోసా

కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి-కంకిపాడు: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసానిస్తుందని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కంకిపాడు మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ పథకాన్ని మంత్రి ప్రారంభించి రైతులకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగు చేసుకునే కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, పిఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు మొత్తం సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం రైతులకు అందజేస్తున్నామని అన్నారు. కృష్ణా జిల్లాలో పిఎం కిసాన్ ద్వారా రూ.22.73 లక్షలు, అన్నదాత సుఖీభవ ద్వారా 66.93 లక్షల నిధులు జమ చేయడం జరిగిందన్నారు. ఈ క్రాప్ బుకింగ్ డేటా ఆధారంగా సొంత భూమిలేని కౌలు సాగుదారునికి అక్టోబర్ నెలలో పది వేలు అందజేస్తామన్నారు. 90 శాతం సబ్సిడీతో బిందు సేద్యం, సబ్సిడీపై ఎరువులు, డ్రోన్‌లు, విత్తనాలు అందజేస్తున్నామని, పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు సూచనలు అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 1450 టన్నుల యూరియాని సరఫరా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహనరావు, ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ పలమనేని సత్యనారాయణ, కంకిపాడు ఏఎంసీ చైర్మన్ రామకోటేశ్వరరావు, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్, కంకిపాడు ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, గోలి వసంత కుమార్, కంకిపాడు సర్పంచ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు చెక్కు అందజేస్తున్న మంత్రి సుభాష్

మొదటిపేజీ తరువాయి

వ్యాపారులకు 'స్మార్ట్' షాక్

వ్యాపార సముదాయాలకు ఈ మీటర్లను బిగించింది. రానున్న రోజుల్లో అన్ని రకాల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లను అమర్చే లక్ష్యంతో అధికార యంత్రాంగం అడుగులు వేస్తోంది. ఈ నూతన విధానం ద్వారా ప్రీపెయిడ్ మీటర్లకు ముందుగానే రీఛార్జ్ చేయవలసి ఉంటుంది. అలా చేయకపోతే సరఫరా ఆటోమేటిక్‌గా నిలిచిపోతుంది. అయితే విద్యుత్ బకాయిల సమస్య రాకుండా, అనవసరపు విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రజల్ని నమ్మిస్తోంది.

అడ్డగోలు బిల్లులతో అప్పుల పాలు

చిట్టూరి సూర్యనారాయణ, పిండిమర నిర్వాహకుడు

అడ్డగోలుగా వస్తున్న విద్యుత్ బిల్లులతో అప్పుల పాలవుతున్నాం. ఈ స్మార్ట్ మీటర్లు వచ్చాక ప్రతి నెలా బిల్లులు రెట్టింపు వస్తున్నాయి. ఇదేమంటే అధికారులు, సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. ఒక నెల రూ.5 వేలకు పైబడి వస్తే మరొక నెల రూ.9 వేలకు పైబడి బిల్లు వస్తుంది. మరొక నెల రూ.25 వేలకు పైగా పెరిగిపోతుంటే వ్యాపారాలు నిర్వహించలేక అప్పుల పాలవుతున్నాం.

వ్యాపారులకు ఇబ్బందులు

వి.రాజా, వస్త్ర దుకాణ యజమాని

స్మార్ట్ మీటర్ల వల్ల వ్యాపారులకు ఇబ్బందులు మొదలయ్యాయి. ఒక నెల బిల్లుతో పోలిస్తే...మరొక నెల బిల్లును అధికంగా పెంచేస్తున్నారు. ప్రతి నెలా వాడే విద్యుత్ వాడకంలో తేడా లేకపోయినా ఎందుకు బిల్లులు పెరుగుతున్నాయో అర్థం కావడంలేదు. ప్రస్తుతం బిల్లులను పాత పద్ధతిలోనే చెల్లిస్తున్నాం. రీఛార్జి పద్ధతి అమలైతే ఇంకా మరిన్ని ఇబ్బందులు తప్పవు.

బోధనేతర కార్యక్రమాలు రద్దు చేయాలి

ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించి పరీక్షలను తెలుగులో రాసే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు జె.లెనిన్‌బాబు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం.రాజేంద్రప్రసాద్, విద్యాసాగర్, కె.విజయ, ఎం.రాజేష్, బి.నాగరాజు, కె.నాగ సోమేశ్వరమ్మ, పి.ఇమాన్యూల్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల అధ్యక్షులు గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

బళ్లారి రాఘవకు నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: నాటకాలపై ప్రత్యేకాభిమానం, ప్రతిభతో తన సమయాన్ని, సంపదను నాటక రంగ పురోగతికి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి బళ్ళారి రాఘవ అని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అన్నారు. తెలుగు నాటకరంగ ప్రముఖులు. ప్రముఖ న్యాయవాది బళ్ళారి రాఘవ 145వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ డా. జి .లక్ష్మీశ స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో బళ్ళారి రాఘవ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంనుండి రాఘవకు నాటకరంగంపై ఆసక్తి ఉండేదని, ఆయన ఆసక్తిని గుర్తించిన ఆంధ్ర నాటక పితామహునిగా పేరొందిన ఆయన మేనమామ ధర్మవరం రామకష్ణమాచార్యులు ప్రోత్సహించారన్నారు. 12వ ఏట మొదటిసారి రంగస్థలంపై నటించి, నాటక రంగంలో సంచలనాలను సష్టించి సినిమా రంగం వైపు వెళ్ళిన గొప్పనటులు బళ్ళారి రాఘవ అని అన్నారు. తొలితరం కథానాయకులలో ఆయన ఒకరని పేర్కొంటూ కళా రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1981లో తపాలా బిళ్లను విడుదల చేసారన్నారు. మొదటిసారిగా తెలుగు సినీ పరిశ్రమకు బళ్లారి నుంచి బళ్లారి రాఘవకు ఆ గౌరవం దక్కిందన్నారు.విశాలమైన ఆలోచనలతో జాతి ప్రగతికి, మూఢాచారాల నిర్మూలనకు నాటకరంగం ప్రధాన సాధనమని భావించి నాటకరంగం అభివద్ధికి ఎనలేని కషిచేసిన మహెూన్నత వ్యక్తి బళ్ళారి రాఘవ అని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.

పిఎం సూర్యఘర్‌పై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ సింగ్ నగర్ లోని షాదీ ఖానా లో శనివారం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా 3 కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ లభిస్తోందని అన్నారు.ఇటీవల పీఎం సూర్యఘర్ పథకం పై విజయవాడలో కలెక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగిందని అన్నారు. ప్రభుత్వ అధికారులతో, బ్యాంకు మేనేజర్లతో సంప్రదింపులు జరిపి నియోజకవర్గంలో ఈ పథకం ద్వారా 50 వేల ఇళ్లకు పైగా సోలార్ కనెక్షన్స్ ఇప్పించి కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించే విధంగా కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు,సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు దేవతోటి నాగరాజు, కార్పొరేటర్లు కంచి దుర్గ, కొంగితల లక్ష్మీపతి, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానది పరివాహక ప్రాంతాలు పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం తన పర్యటనలో భాగంగా కష్ణానది ప్రవాహిక ప్రాంతాలైన పునమిఘాట్, భవాని ఘాట్, మరియు సివిఆర్ ఫ్లైఓవర్, ఊర్మిళ సుబ్బారావు నగర్ పర్యటించి వరద ముంపు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఊర్మిళ సుబ్బారావు నగర్, సివిఆర్ ఫ్లై ఓవర్ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్ లలో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నగరంలో డిసిల్టింగ్ పనులను నిరంతరాయంగా చేస్తుండాలని ఎప్పటికప్పుడు సిల్ట్‌లను తీస్తూ నీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, DAMMALAPATI VENKATA KRISHNA RAO S/o. RAGHUNADHA RAO (old name) Resident of D.No.1-49, Gottumukkala, NTR District, Andhra Pradesh-521180. My Name has been changed to **DAMMALAPATI VENKATA RAO S/o. RAGHUNADHA RAO (New name)**. Hereafter my name is known as **DAMMALAPATI VENKATA RAO S/o. RAGHUNADHA RAO.**

ఒరిజినల్ దస్తావేజు పోయినది (ప్రకటన)

నా క్లయింటు అయిన శ్రీ శీర కిరణ్, తండ్రి సాంబశివరావు, నివాసము: డో.నెం. 37-1-25, జాన్ స్ట్రీట్, నియర్ ఎం.కె. గాంధీ స్కూల్, లబ్బీపేట, విజయవాడ, ఎన్.టి.ఆర్.జిల్లా, సెల్ నెంబరు: 8099934464 వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా ది.30-07-2025వ తేదీ సాయంత్రము 5.00 గంటల సమయములో నా క్లయింటు పటమట సబ్ రిజిస్ట్రారు కార్యాలయము, విజయవాడలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషను వారి తరుపున విజయవాడ మున్సిపల్ కమీషనరు గారిచే తన తాత గారైన శీర అప్పారావు గారి పేరిట రిజిష్టరు కాబడ్డ రిజిష్టరు కన్వేయన్స్ డీడ్ నెంబరు: 852/2005 (తేదీ: 17-02-2005) ఎన్‌టిఎస్ నెంబరు: 33, రెవెన్యూ వార్డ్ నెంబరు: 11, బ్లాక్ నెంబరు: 2, డో.నెం. 37-1-25ఎ గల ఆస్తికి సంబంధించిన దస్తావేజును తన పేరిట రిజిస్ట్రేషను చేయించుకొని, సదరు దస్తావేజును జిరాక్స్ తీయించుకోను నిమిత్తము నక్కల రోడ్, సూర్యారావుపేట, విజయవాడలో వెళ్ళుచుండగా పై తెలిపిన ఒరిజినల్ కన్వేయన్స్ డీడ్ దస్తావేజు మార్గము మధ్యలో పడిపోయినది సదరు దస్తావేజు నిమిత్తము ఎంతగా వెదికిననూ ఆచూకీ తెలియ లేదు, సదరు దస్తావేజుని ఎవరైనా కనుగొనినచో దయచేసి నాకు గాని నా క్లయింటు నకు తెలియ చేయగలరు. సదరు దస్తావేజుపై ఎవరైననూ ఎటువంటి లావాదేవీలు జరిపిననూ తెల్లనేరవని తెలియచేయటమైనది.

ఇట్లు
షేక్ బాజీ
అడ్వకేట్, విజయవాడ
సెల్: 8341139575

ప్రకటన
మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. No. 47/2024

Between:
కారుమూరి వెంకట సుబ్బారావు & అదర్స్ వగైరా ... వాదులు
మరియు
M/s. సత్యశ్రీ హయగ్రీవ రైస్ మిల్, మెయిన్ రోడ్, పెడన & ఆదర్స్.. ప్రతివాదులు
To,
12వ ప్రతివాది : చీకటమర్ల ఈశ్వరీ రత్నమాల, D/o. యెందూరి వెంకట రత్నారావు, R/o. డోర్ నెంబర్. 54-1-7/38, అరుణా నివాస్, గురునానక్ కాలనీ, విజయవాడ.

పై నెంబరు దావా లో 12వ ప్రతి వాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 13.08.2025నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30ని. లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది :13.08.2025

లంకిశెట్టి బాలాజీ
మచిలీపట్నం — **వాదుల తరపున న్యాయవాది**
తేది:29-7-2025 — **మచిలీపట్నం.**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
MVOP NO 53/2024

Between
జస్వంత్ బోడమ్మా బాయ్ & అదర్స్ ...పిటిషనర్స్
వర్సెస్
షేక్ కరీముల్లా అండ్ అదర్స్ ....రెస్పాండెంట్స్
To
R2)
జొన్నలగడ్డ అనిల్ కుమార్
S/o బాబురావు R/o ఫ్లాట్ నెంబర్ 52-B,
C2 block పూర్ణానంద పేట,విజయవాడ,
కృష్ణా జిల్లా.

పై నెంబర్ MVOPలో క్లెయిమ్ నిమిత్తం మీ పైన మరి ఇతరుల పైన పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు కావున మీరు తేదీ 01-09-2025న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు ఆక్షేపణలు తెలుపునవలెయను లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేది : 01-09-2025

ఇట్లు
గొట్టిపాటి శ్రీనివాసరావు
పిటిషనర్ తరపు న్యాయవాది
ఒంగోలు

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.306/2022
శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ... వాదులు
-వర్సెస్-
1. వై.శ్రీ లక్ష్మి
2. బి.గల్లి రెడ్డి ... ప్రతివాదులు

మొదటి ప్రతివాదికి దావా సమన్లు

1). వై. శ్రీ లక్ష్మి భర్త వై.యం.బి.అచార్యులు
కంభంపాడు గ్రామం, ఎ.కొండూరు మండలం,
క్రిష్ణ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై డిక్లరేషన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.37B in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : Plot No.42A
West: 33 feet road.
North : Plot No.37A and South : Plot No.38A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
వాది పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.276/2022 ఇన్ ఓ.యస్.నెం.306/2022
శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ... అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
1. వై. శ్రీ లక్ష్మి
2. బి.గల్లి రెడ్డి ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి రెస్పాండెంటుకు నోటీసు

1). వై. శ్రీ లక్ష్మి భర్త వై.యం.బి.అచార్యులు
కంభంపాడు గ్రామం,ఎ.కొండూరు మండలం,
క్రిష్ణ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై ఇంజక్షన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి రెస్పాండెంటు /మొదటి ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.37B in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : Plot No.42A
West: 33 feet road.
North : Plot No.37A and South : Plot No.38A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారుల పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.275/2022 ఇన్ ఓ.యస్.నెం.306/2022
శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ... అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
1. వై. శ్రీ లక్ష్మి
2. బి.గల్లి రెడ్డి ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి రెస్పాండెంటుకు నోటీసు

1). వై. శ్రీ లక్ష్మి భర్త వై.యం.బి.అచార్యులు
కంభంపాడు గ్రామం,ఎ.కొండూరు మండలం,
క్రిష్ణ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై ఇంజక్షన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి రెస్పాండెంటు /మొదటి ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.37B in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : Plot No.42A
West: 33 feet road.
North : Plot No.37A and South : Plot No.38A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారుల పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.277/2022 ఇన్ ఓ.యస్.నెం.306/2022
శ్రీమతి.యస్.నాగేశ్వరమ్మ మరియు మరొకరు ... అర్జీదారులు/వాదులు
-వర్సెస్-
1. వై. శ్రీ లక్ష్మి
2. బి.గల్లి రెడ్డి ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

మొదటి రెస్పాండెంటుకు నోటీసు

1). వై. శ్రీ లక్ష్మి భర్త వై.యం.బి.అచార్యులు
కంభంపాడు గ్రామం,ఎ.కొండూరు మండలం,
క్రిష్ణ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

పై కోర్టు యందు పై షెడ్యూలు దాఖాలా ఆస్తిపై ఇంజక్షన్ కోరుతూ మీపైన పైదావా దాఖలు చేసియున్నారు. ఇందులో మొదటి రెస్పాండెంటు /మొదటి ప్రతివాది అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 01-9-2025వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు అడ్వకేటు ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

Schedule: Vacant House plot bearing plot No.37B in survey No.138 admeasuring 122.22 Sq Yards, or 1100 Sq Feets, Plotted under L.P.No.431/85,Situated at Indraprastha Nagar, Kallur Village & Mandal,Kurnool Dist.A.P. is bounded with boundaries:
Measuring : East - West : 55 feets.
North - South: 20 Feets
Bounded on : East : Plot No.42A
West: 33 feet road.
North : Plot No.37A and South : Plot No.38A

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :01-9-2025

యం.డి.వి.జోగయ్యశర్మ
అర్జీదారుల పరం అడ్వకేటు,
కర్నూలు.

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ

గన్నవరంలో...

కంకిపాడులో...

మొవ్వలో...

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో శనివారం విద్యుత్ స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. మోపిదేవి మండల సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్ మాట్లాడుతూ ఆగస్టు 5న జరిగే జరిగే మహాధర్నాలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. రైతు సంఘం నాయకులు బెజవాడ నాగేశ్వరరావు, కార్పెంటర్ వర్కర్స్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ** : మండల పరిధిలోని కూచిపూడిలో ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు శీలం నారాయణరావు, చెరుకు శ్రీనివాసరావులు స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు** : ప్రజా వ్యతిరేకతను పట్టించుకోకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఎంకోడూరు మండల కార్యదర్శి పోలబత్తిన మోహన్రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే వాటి వల్ల కలిగే నష్టాలను గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. పలువురు సిపిఎం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గన్నవరం** : ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ శనివారం గన్నవరంలో ప్రజా వేదిక నాయకులు విస్తత ప్రచారం నిర్వహించారు. ఈనెల 5వ తేదీన విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలన్నారు. వేదిక నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ జోషి , ప్రజా వేదిక నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, మిరప నాగేశ్వరరావు, చినబాబు, ఏసుదాసు, మోహన్ రావు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు, విజయరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామంలో స్మార్ట్ మీటర్లు ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ, కరపత్రాలు పంపిణీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు టి నరేష్, శివశంకర్ రావు, ఈ కోటేశ్వరరావు, బుల్లియ వేణు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - గుడివాడ** : సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక బాపూజీనగర్‌లో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, బొంతు వెంకటేశ్వరరావు, సుధాకర్, రేపాని కొండలు మాట్లాడుతూ పేదలు, దళితులు నివాస ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల ప్రజలపై భారం పడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు, బాపూజీనగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి మొవ్వ:** ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు బిగింపు నిలుపుదల చేయాలని, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సర్ చార్జీల ఎత్తివేయాలని మొవ్వ మండలంలో భట్లపెనుమర్రులో శనివారం ఇంటింటికి తిరిగి సంతకాలు సేకరిం చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఐనంపూడి వెంకటేశ్వరరావు, సిఐటియు మొవ్వ మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

7న చలో విజయవాడను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మోపిదేవి : విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల సమస్యల పరిష్కారానికి ఈనెల 7న జరిగే చలో విజయవాడ కార్యక్రమానికి జయప్రదం చేయాలని యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మాదాల వెంకటేశ్వరావు అన్నారు. ఈ మేరకు శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదాల వెంకటేవ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల రెండు దశాబ్దాలుగా సంస్థని నమ్ముకొని పర్మినెంట్ చేస్తారని పని చేస్తున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు ఇవ్వడం లేదని, అందువల్ల సమస్యల పరిష్కారానికి కార్మికులంతా చలో విజయవాడ కార్యక్రమం పాల్గొనాలని పిలుపునిచ్చారు. చిరువోలు జయరాజు, కొల్లాటి శ్రీనివాసరావు శివ, నడకుదుటి నరసింహారావు, అవనిగడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పోలీస్ స్టేషన్ సీఐ ట్రాఫిక్ పెద్దిరాజు ఆధ్వర్యంలో రవీంద్ర భారతి స్కూల్, గన్నవరంలో విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చిన్నారులకు రోడ్డుపై నడవడం, సురక్షితమైన దారులు ఎంచుకోవడం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించాల్సిన అవసరం తదితర అంశాలపై విస్తతంగా అవగాహన కల్పించారు. స్కూల్ టీచర్లు, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది హాజరయ్యారు.

ముగిసిన నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ప్రాంగణంలో వరిలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి పై ఆరు రోజులు నిర్వహించిన నైపుణ్యత శిక్షణా కార్యక్రమం శనివారం రోజున ముగిసింది. సమయానుకూల మెళకువలు పాటించడం ద్వారా నాణ్యమైన వరి విత్తనాల ఉత్పత్తి చేసి గ్రామీణ యువత భవిష్యత్తు లో మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని కేవికే సమన్వయ కర్త డా. డి. సుధారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు సర్టిఫికేట్లను సుధా రాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.యం.వెంకట లక్ష్మీ, డా.వి.మంజు వాణీ, డా.కే. రేవతి మరియు గ్రామీణ యువత పాల్గొన్నారు.

రైతులకు యూరియా అందించాలి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలంలో గ్రామాలలోని రైతులకు సకాలంలో యూరియా అందించాలని కౌలురైతు సంఘం మండల నాయకులు నరేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బస్టాండ్ వెనుక గల మండేపూడి నాగభూషణరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో సొసైటీలలో యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వి శివశంకరరావు, కౌలు రైతు సంఘం నాయకులు మరియాదాస్ తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ కోట్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : వర్షాకాలంలో పారిశుధ్య సిబ్బంది ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈడుపుగల్లు గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బందికి తాగునీటి సరఫరా సిబ్బందికి, వీధి దీపాలు రిపేరు చేయు సిబ్బందికి సర్పంచ్ ఇందిర రెయిన్ కోట్లు శనివారం పంపిణీ చేశారు. పంచాయతీ ఈవో కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి అధ్యక్షునిగా రాజకుమార్

ప్రజాశక్తి చల్లపల్లి : లైన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వి ఆర్ కె నగర్ నూతన అధ్యక్షతనగా చల్లపల్లి ఉపసర్పంచ్ ముప్పనేని రాజకుమార్ నాని ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. కార్యదర్శిగా వరదా హరి గోపాల్ కోశాధికా రిగా నరా సాయిబాబు ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా ఏఎల్ఆర్‌కే ప్రసాద్, పరిసే యుగంధర్ కుమార్, సహాయ కార్యదర్శిగా ఉప్పల సాంబశివరావు, మెంబర్షిప్ చైర్ పర్సన్ గా కొల్లిపర మధు, ఎల్‌సిఐ ఎఫ్ కోఆర్డినేటర్‌గా రాయపాటి రాధాకష్ణ, అనుబంధాల చైర్పర్సన్ గా కంఠంనేని సుధాకర్ రావు, అరజా శ్రీనివాసరావు, వేమూరి మురళీకష్ణ లు ఎన్నికయ్యారు. ఏడుగురు సీనియర్ బోర్డ్ ఆఫ్ సభ్యులుగా వ్యవహరించనున్నారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం రాత్రి స్థానిక శారద గ్రాండియర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నారు.

విద్యాశాఖ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - గుడివాడ : పాఠశాలలోనికి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాం శాల విద్యాశాఖ ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని, కావున ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఈ ప్రేమ్‌కుమార్, ఎస్ సమరంలు డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్యభవనంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల విద్యా కమీషనర్ ఇచ్చిన ఉత్తర్వులు మూలంగా విద్యార్థులు తమ స్వేచ్ఛను కోల్పోతారని అన్నారు. ఇది విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు తెలుసుకునేందుకు వెళ్ళిన వారికి ఈ ఉత్తర్వులు ద్వారా అనుమతులు ఉండబోవని దీని ద్వా రా విద్యార్థుల సమస్యలు బయటకి రాకుండా విద్యార్థుల నోరు నొక్కే ప్రయత్నమేనని అర్థం అవుతుం ద న్నారు. ఇటువంటి వైఖరి సరైనది కాదన్నారు. ఈ ఉత్తర్వులు ద్వా రా ఇక నుండి ప్రైవేటువారి వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి-పామర్రు : నేడు సమాజంలో గంజాయి వాడకం పెనుప్రమాదంగా మారిందని ముఖ్యంగా యువత వాటికి దూరంగా ఉండాలని పామర్రు సీఐ సుభాకర్ అన్నారు. శనివారం స్థానిక స్టేషన్లో గంజాయి కేసులో ముద్దాయిలుగా ఉన్న వారికి ఆయన కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం, సిగరెట్, గంజాయి వంటివి మొదట సరదాగా ప్రారంభిస్తారని కానీ తర్వాత అవి వ్యసనంగా మారుతాయన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు లేకుండా తిరిగేవారు ఎక్కువగా ఈ వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. చెడు అలవాట్లలో పడి విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చిన్నచిన్న ఉపాధి పనులు చేసుకునేవారు తమ కుటుంబంలో సమస్యలను తెచ్చుకుంటున్నారని అన్నారు. గంజాయి కారణంగా విచక్షణారహితంగా నేరాలు జరుగుతున్నాయని గంజాయి వంటి మత్తు పదార్థాలను అమ్మిన, చేరవేసినా, వినియోగించిన వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ వ్యసనాలలో ఉన్నవారు వాటిని విడిచిపెట్టి మంచి ప్రవర్తనతో సమాజంలో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై. సత్య కళ పామర్రు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌన్సిలింగ్ ఇస్తున్న పామర్రు సిఐ సుభాకర్

పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-మోపిదేవి : పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు స్థాయికి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం మోపిదేవి మండలం బొబ్బర్లంకలో జిల్లా ఉద్యానవన శాఖ, 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రయివేటు లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మేళా -2025 జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామంలో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టిన రైతు మత్తి కష్ణారావు రెండు ఎకరాల భూమిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలను సైతం తట్టుకుని నిలబడే ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులు దష్టి సారించాలని పిలుపునిచ్చారు. పామాయిల్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పరిస్థితిలో మన దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరిగితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్ అవసరం గణనీయంగా తగ్గించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కల కొనుగోలుపై రైతులకు నూరు శాతం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జే.జ్యోతి, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, జోనల్ మేనేజర్ విక్రమ్, సర్పంచ్ దొప్పలపూడి గంగాభవానీ, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటశాల పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘంనకు పాలు పోస్తున్న పాల ఉత్పత్తి దారుడు దేవినేని రామమోహనరావు ఇటీవల మృతిచెందగా కృష్ణా మిల్క్ యూనియన్ వారి క్షీరభందు పథకం కింద కుటుంబ సభ్యులకు రూ.50,000లు కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకట రమణ, సంఘ అధ్యక్షులు గొర్రెపాటి సురేష్ శనివారం అందించారు. పామర్రు పాల శీతల కేంద్రం మేనేజరు గోపీనాథ్, సూపర్ వైజరు తమ్మన సురేష్ కుమార్, సంఘ వేతన కార్యదర్శి వేమూరి వెంకట గోపాలకష్ణ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న దృశ్యం

నేడు బెరంపార్క్‌లో నృత్య పోటీలు

ప్రతి ఆదివారం కొనసాగింపు : విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ ఆదేశాల మేరకు బరం పార్క్‌లో నృత్య పోటీలు ఆగస్టు 3, 2025 ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి ప్రారంభమవుతాయని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆగష్టు 3న మొదలై ప్రతి ఆదివారం నృత్య పోటీలు బరం పార్క్‌లో జరుగుతాయని అన్నారు. నృత్య పోటీలు నాలుగు కేటగిరీలో జరుగుతున్నాయని, వయసు ఆధారిత క్యాటగిరీలో ఆరు సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నవారు మొదటి కేటగిరీలో, ఏడు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు రెండో కేటగిరి, 11 నుంచి 15 సంవత్సరాల వరకు మూడో క్యాటగిరి 16 సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్నవారిని నాలుగో క్యాటగిరీగా విభజించి, క్లాసికల్, జనరల్, సోలో, గ్రూప్ డాన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 3వ తేదీ ఆదివారం మొదటి క్యాటగిరితో మొదలు పెడుతున్నట్లు తెలిపారు. ఇలా ప్రతి ఆదివారం ఒక్కో క్యాటగిరి వారికీ నృత్య పోటీలు నిర్వహించి ఐదో ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

7న చలో విజయవాడ జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్రంలో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని కొండపల్లి 220/132 కెవి సబ్ స్టేషన్‌లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) సిపిడిసిఎల్ కమిటీ అధ్యక్షులు పి.అనిల్ కుమార్, రాష్ట్ర ట్రెజరర్ ఎస్.విజయరావు ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా అధ్యక్షులు విజయరావు మాట్లాడుతూ 7న చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిపిడిసిఎల్ కమిటీ అధ్యక్షులు పి.అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల అందరిని తెలంగాణ తరహాలో మధ్యలో ఉన్న దళారులను తొలగించి కార్మికులందరినీ సంస్థలో విలీనం చేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని కార్మికులందరికీ కోటి రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని పనిచేస్తున్న సంవత్సరాలు పరిగణనలోకి తీసుకొని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికుల్లో జీతాలు వ్యత్యాసాలు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి కిషోర్, పి.ప్రభాకర్, కె.యేసు, సిహెచ్ తిరుపతిరావు, టీ మల్లికార్జున్ కార్మికులు పాల్గొన్నారు.

వృద్ధుల సమక్షంలో స్నేహితుల దినోత్సవం

విజయవాడ : స్నేహితుల దినోత్సవం సందర్భంగా నగరానికి చెందిన ఉమెన్ వరల్డ్ ఆర్గనైజేషన్, శ్రీ స్నేహ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక విజయ హార్ట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న అమ్మ ఓల్డేజ్ హోమ్‌లో వేడుకలు నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో కేకు కట్ చేసి భోజనం అందజేసి వారితో కలిసి భోజనం చేశారు. ప్రముఖ వైద్యులు పునూరు లిఖిత రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ అవనిగడ్డ సునీత నేతృత్వం వహించారు. స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ఓల్డేజ్ హోమ్ నిర్వాహకులు డి.రాంబాబు, మాజీ కార్పొరేటర్ వై.శ్రీనివాసరావు, ఆయా సంఘాల సభ్యులు లహరి, విజయలక్ష్మి, సునీత రెడ్డి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం, అన్నదానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వారి స్వగృహం నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీతో పట్టణంలోని ఉక్కు కళావేదిక వద్దకు చేసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విజయవాడ బెస్ట్ హాస్పిటల్ వారి ఉచిత మెగా వైద్య, రక్త శిబిరాన్ని పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి శిబిరాలను జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను కుటుంబ సమేతంగా పాల్గొని ప్రారంభించారు. ఉక్కుకాల వేదికలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ప్రశంసా పత్రాలు, జనసేన గ్లాస్ గుర్తును ఉదయభాను వారికి అందజేశారు.

కోతి దాడి - మహిళకు గాయాలు

ప్రజాశక్తి - మైలవరం :

మైలవరంలో కోతుల బెడదకు స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మైలవరంలోని పలు వార్డుల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. నివాసాల్లోకి ప్రవేశించే నివాసాల్లోనే ఉంటున్న వారిపై దాడిచేసిగా యపరుస్తున్నాయి. నిత్యావసర సరుకులను ఇండ్లలోని సామాగ్రిని ధ్వంసం చేస్తున్నాయి. అడ్డ వచ్చిన వారిపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులపై కూడా వానరాలు తమ ప్రభావాన్ని చూపుతున్నాయి. గతంలో స్థానికంగా ఉన్న హాస్టల్ విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంలో కోతులు దాడి చేయటంతో విద్యార్థులు గాయపడిన సంఘటనలున్నాయి. శనివారం మైలవరంలోని పదో వార్డు శివాజీ వీధిలో ఒక మహిళ పెరట్లో దుస్తుల ఆరవేస్తూ ఉండగా ఆమెపై పడి దాడి చేసి ఆ మహిళ రెండుకాళ్ల కండ కొరికేశాయి. తీవ్రంగా గాయపడిన మహిళ లబోదిబోమంటూ ఆసుపత్రికి పరుగులు తీశారు. మైలవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను ధ్వంసం చేయటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు చెబుతున్నారు. కొత్తగూడెం, చిలుకూరి వారి గూడెం గ్రామాల్లో కోతుల బెడద నివారించేందుకు గ్రామస్తులు నెలవారీగా వేతనం చెల్లించే కోతుల బారి నుండి రక్షించేందుకు కాపరులను ఏర్పాటు చేసుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడదతో పాటు కుక్కలు స్థానికులపై దాడి చేసే గాయపరచడంతో అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు స్పందించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కుక్కలు కోతుల బారి నుండి రక్షించాలని పలువురు కోరుతున్నారు.

కొండపల్లిలో రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి బి కాలనీ సెంటర్ వద్ద భారీగా రేషన్ బియ్యాన్ని ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణ్ నాయక్ స్వాధీన పరచుకున్నారు. శనివారం తెల్లవారుజామున అక్రమంగా తరలి వెళుతున్న నాలుగు టన్నుల రేషన్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. రేషన్ బియ్యాన్ని తరలించే వాహనం కొండపల్లికి చెందిన దేవరాజ్ అనే వ్యక్తికి చెందినదని పోలీసులు గుర్తించారు. ప్రభుత్వం అందిస్తున్న బియ్యం బస్తాలను నేరుగా తరలించటం గమనార్హం. సివిల్ సప్లైలో అధికారుల నిర్లక్ష్యం వల్ల డైరెక్ట్‌గా రేషన్ డిపోల నుంచి గన్ని బ్యాగులు ట్రక్ ఆటోల్లో భారీగా తరలించడంపై అధికారులపై వస్తున్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే అదునుగా చూసుకొని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అధికారులతో మమేకమై భారీ స్థాయిలో అక్రమంగా పిడిఎస్ రైస్ ప్రభుత్వం వారి నుంచి వచ్చే గన్ని బస్తాలు తరలింపుపై ప్రజా ప్రతినిధులు అధికారులపై మండిపడుతున్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

చిల్లకల్లు నుంచి జగ్గయ్యపేట వైపుకు వస్తున్న సీతారాంపురానికి చెందిన భార్యాభర్తలు గింజుపల్లి అరుణ, పూర్ణచంద్రరావు దంపతులు అదే మార్గంలో పల్సర్ బైక్‌పై వచ్చిన అగంతకులు అరుణ మెడలోంచి నాంతాడు లాక్కొని పరార్ అయ్యారు. ఏం జరిగిందో తెలుసుకునే లోపే అగంతకులు అదృశ్యం అయ్యారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ సంఘటన శుక్రవారం రాత్రి బాధితులు పోలీసులను కలిసి ఫిర్యాదు చేశారు. 23 గ్రాముల నాంతాడు సుమారు రూ.2 లక్షల విలువ చేస్తుందని బాధితులు తెలిపారు. జగ్గయ్యపేట ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి సిసి కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

మలబార్ గోల్డ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రావణ మాసంలో ప్రతి ఏడు లాగానే ఆర్టిస్ట్రీషో బ్రాండెడ్ జ్యువలరీ ఎగ్జిబిషన్‌ను బందర్ రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో వినియోగదారుల సమక్షంలో శనివారం ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుందని షోరూం మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం తెలిపారు. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం 'మైన్' ధ్రువీకరించిన వజ్రాభరణాలు న్నాయన్నారు. వివాహం, పార్టీ సంబరాల కోసం, 'ఎరా' అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, 'ప్రెష్యా' జాతిరత్నాభరణాల సముదాయం, 'ఎత్నిక్స్' హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు, 'జోల్' అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకుంటాయన్నారు. 'డివైన్' భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం 'స్టార్లెట్' పిల్లల ఆభరణాలు ఈ ఎగ్జిబిషన్‌లో లభిస్తాయని తెలిపారు. ఈ ప్రదర్శన ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించబడుతుందన్నారు.

కలప అక్రమ రవాణా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

మండల పరిధిలో కలప మాఫియాలు బహిరంగంగా హవా చేస్తున్నారు. ట్రాన్సిట్ పర్మిట్లు లేకుండా, నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లలో టేకు కలపను తరలిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు మాత్రం చూడనట్టే వ్యవహరిస్తున్నారు. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు అక్రమ రవాణాపై కళ్లుమూసుకుని కూర్చోవడం వెనుక పెద్దల ఆశీస్సులు ఉన్నాయా? లేక లాభాల పాలిట అవినీతి జ్వాలల్లో కాలిపోతున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జగ్గయ్యపేట మండలంలోని గండ్రాయి నుండి షేర్ మహమ్మద్ పేట వెళ్లే మార్గం మధ్యలో టేకు కలపతో అనుమతి పత్రాలు లేకుండా శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తున్నారు. ఈ తతంగం అంతా బీట్ ఆఫీసర్‌కు తెలిసే జరుగుతుందన్న అనుమానాలు, ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ట్రాక్టర్ డ్రైవర్‌ని అడగగా ప్రతిరోజు ఐదు నుండి పది ట్రాక్టర్ల కలప లోడ్స్ వెళ్తుందని సమాధానం చెప్పారు. ఈ పర్మిషన్ లేకుండా కలప రవాణా వల్ల ప్రభుత్వానికి లక్షల, కోట్ల రూపాయల్లో ఆదాయానికి తీరని నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకోని దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

'సూపర్ సిక్స్' అమలు చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట :

పట్టణంలోని ఎల్ఎల్ఎస్ ఫంక్షన్ హాలులో సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభల సందర్భంగా 2వరోజు శనివారం ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, అదానీ స్మార్ట్ మీటర్లను రాష్ట్రంలో బిగించే ప్రయత్నాలు మానుకోవాలని, దీనికి వ్యతిరేకంగా ఆగస్టు 5వ తేదీ ప్రజా పోరాటం చేయడం జరుగుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్, జగ్గయ్యపేట నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు అంబోజి శివాజీ, జూనెబోయిన శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

బడ్డీ కొట్టు దగ్ధం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని మంగోల్లు గ్రామంలో ఎస్సీ కాలనీలో బడ్డీ కొట్టు అనుమానాస్పదంగా అగ్నికి దగ్ధమైంది. సేకరించిన సమాచారం మేరకు ఆ గ్రామానికి చెందిన కర్లపూడి కుమారి ఎస్సీ కాలనీ వద్ద బడ్డీ కొట్టు నడుపుకుంటోంది. అర్ధరాత్రి బడ్డీ కోట్లు నుంచి మంటలు రావడంతో అప్రమత్తమై చూడగా అప్పటికే కొట్టులోని వస్తువులన్నీ కాలిపోయాయి. ప్రమాదవశాత్తు కాలిందా, ఎవరన్నా కావాలని నిప్పు పెట్టారా అనేది తెలియాల్సి ఉంది. సుమారు రూ.35 వేల వరకు నష్టం జరిగిందని ఆ బాధితురాల తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు అభినందన

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాల లో కానిస్టేబుళు గా నియమితులైన అభ్యర్థుల ను తిరువూరు గ్రంథాలయంలో శనివారం అభి నందించినట్లు గ్రంథాలయ అధికారిణి పద్మా వతి తెలిపారు. గ్రంథాలయంలో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలను, మెటీరియల్ ను 30 మంది నిరుద్యోగ అభ్యర్థులు కష్టపడి చదివి కానిస్టేబుళ్ల పరిక్ష రాయగా 22 మంది సెలెక్ట్ అవటం అభినందనీయ మన్నారు. ఈ గ్రంథాలయం చరిత్రలోనే 22 మంది ఉద్యోగాలు పొంద టం గర్వంగా ఉందన్నారు. ఈసందర్భం గా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విసన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు రాంబాబు మరియమ్మ ఇటీవల బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లారు. వారిని పాఠశాలలో ప్రస్తుతం చేరిన ప్రధానోపాధ్యాయులు బివి రామారావును శనివారం పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. విస్సన్నపేట మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దుర్గారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైనికులకు రాఖీలు పంపిన 'క్రాంతి' విద్యార్థులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : క్రాంతి హైస్కూల్ విద్యార్థులు రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని దేశ సరిహద్దుల్లో పహారా కాస్తున్న మన సైనికులకు రాఖీలను తమ స్వహస్తాలతో తయారు చేసి పంపించారు. తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ మనమందరం ప్రశాంతమైన జీవితాన్ని గడపడం కోసం నిరంతరం పహారా కాస్తున్న తమ విధులను నిర్వహిస్తున్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వారికి తమ వంతుగా ఈ రాఖీలను తయారు చేసి శనివారం పోస్ట్ ఆఫీస్‌లో వాటిని కొరియర్ చేశారు. ఇది ఒక అనుబంధ భావాన్ని పెంపొందిస్తుందని విద్యార్థులు తెలిపారు. కరస్పాండెంట్ మురళీమోహన్ విద్యార్థులను, ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అభినందించారు.

పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గండ్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో శనివారం జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 149వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు మాట్లాడుతూ పింగళి గొప్ప దేశభక్తుడని మన దేశానికి ఒక ప్రత్యేక పతాకం ఉండాలని భావించి 1921లో గాంధీ స్ఫూర్తితో మూడు రంగుల పతాకాన్ని రూపొందించారన్నారు.

మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం

అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు

• లక్షల్లో అద్దె చెల్లింపులు • ప్రభుత్వ ఖజానాకు గండి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రజలకు అనునిత్యం మెరుగైన సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు ఏళ్ల తరబడి ప్రైవేటు భవనాల్లో కూనరిల్లుతున్నాయి. అరకొర సౌకర్యాలు నడుము ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ఈ క్రమంలో లక్షలాది రూపాయలు అద్దెల రూపంలో ప్రభుత్వం, ప్రజాధనాన్ని ప్రైవేటు పాలు చేస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉయ్యూరు పట్టణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన కార్యాలయాలు మెండుగా ఉన్నాయి. ప్రజలకు సేవలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరి. ఈ క్రమంలో ఉయ్యూరు మండల పరిషత్ కార్యాలయం మహిళా సమాఖ్య భవనంలో అద్దెకు ఉండగా, తాసిల్దార్ కార్యాలయం మార్కెట్ యార్డ్ గెస్ట్ హౌస్ లోను, ఆర్డీవో కార్యాలయం మార్కెట్ యార్డ్ మీటింగ్ హాల్లోను కొనసాగుతున్నాయి. వీటికి తోడు సివిల్ సప్లై మార్క్ఫెడ్ భవనాలు సైతం మార్కెట్ యార్డ్ లోని కొనసాగుతున్నాయి. వీటికి తోడు సెంట్రల్ ఎక్సైజ్, స్టేట్ ఎక్సైజ్ లతోపాటు లేబర్, పోస్టల్ సబ్ ట్రెజరీ, రిజిస్టర్ ఆఫీస్ లు అద్దె భవనంలోనే సుమారు 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన డీఎల్పిఓ ఆఫీస్ , వెలుగు కార్యాలయం, డి ఎల్ డి వో కార్యాలయం , ఆర్టీవో కార్యాలయం , విద్యుత్ శాఖ డి ఈ ఈ కార్యాలయం రైతు బజార్‌తో పాటు ఉయ్యూరు పట్టణంలో సుమారు పది వార్డు సచివాలయాలు, మండలంలో ముదునూరు, పంచాయతీ కార్యాలయం పాటు చివరకు న్యాయస్థానం (ఉయ్యూరు జూనియర్ సివిల్ కోర్టు) సైతం అద్దె భవనాల్లో దర్శనమిస్తున్నాయి. స్థానికేతరులు పాలకులు కావడంతో, వారికి పట్టణం పట్ల చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి ప్రైవేటు భవనాల్లో ప్రభుత్వం కార్యాలయాల్లో నిర్వహిస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ప్రైవేటు పాలు చేస్తున్న పరిస్థితుల నెలకొన్నాయి. శాఖల మధ్య సమన్వయ లోపం అన్ని ప్రభుత్వ శాఖలు కావడం తో అద్దె బకాయలు కోట్లకు చేరినాయి. ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యల్లో భాగంగా అన్ని కార్యాలయాలకు ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

దాతల సాయం కు శాపం..

ప్రజాసేవలో భాగంగా ఓ దాత దాతత్వంతో లక్షలాది రూపాయలు విలువచేసే భూమిని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి గండిగుంట శివారు కాకాని నగర్ లో ఉచితంగా దానం చేశారు . సుమారు 10 సంవత్సరాల క్రితం ఉయ్యూరు శివారు కాకాని నగర్ ప్రాంతంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దాతత్వంతో సుమారు ఎకరం భూమిని దానంగా ఇచ్చి ప్రభుత్వ కార్యాలయాలకు రిజిస్ట్రేషన్ చేశారు. నాటినుండి నేటి వరకు కార్యాలయాల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో దాతల ఆశయానికి శాపం పట్టుకుంది. ఆ ప్రాంతంలో తాసిల్దార్ , మండల పరిషత్, ఐసిడిఎస్, ఉయ్యూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ తో పాటు రూరల్ స్టేషన్ లు నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వం నిర్మాణానికి సొంత నిధులు కేటాయించగా అసంపూర్తిగానే నిర్మాణ దశలో దర్శనమిస్తున్నాయి. ప్రజా సేవలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి దాతల సాయాన్ని ప్రజాసేవకు ఉపయోగపడేలా ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలని కోరుతున్నారు.

అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఎక్సైజ్ కార్యాలయం

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల ఆగస్టు 5వ తేదీన కృష్ణా జిల్లాలో "రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం" అనే కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కష్ణ జిల్లా అధ్యక, కార్యదర్శులు పి రాము, తోట వరప్రసాద్ తెలిపారు. శనివారం సంఘ కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో అధ్యక్ష, కార్యదర్సులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్య నారాయణ ఇచ్చిన పిలుపుమెరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలతో పాటు ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలపై ఉద్యోగులతో "టీ" తాగుతూ చర్చిస్తామన్నారు. 5వ తేదీన జరిగే కార్యక్ర మంలో ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజ్ సెక్రెటరీ ఎస్ రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ లు, ఎస్ వి వి రామారావు జి శ్రీనివాసరావు, ఎం డి సలీం, కోశాధికారి పవన్ కుమార్, ఎస్ ఏ ఎస్ హుస్సేన్,, కే లోకేష్, కే కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు వి సత్యనారా యణ, ఎం వీరబాబు, ఏ రమేష్ బాబు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం వందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వారి వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. మచిలీపట్నం నాగమణి రెటీనా ఇన్స్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి వైద్య బందంచే నేత్ర వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి కళ్ళజోళకు సిఫారసు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. పాతికేళ్లుగా జన్మభూమి కోసం పాటు పడుతున్న డాక్టర్ సి ఎల్ వెంకటరావును రాష్ట్ర టిడిపి నాయకుడు గుత్తా చంటి దుశ్శాలువాలతో సన్మా నించారు. అలాగే ఆదివారం విజయవాడ కామినేని హాస్పి టల్ వారు, హెూమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ వెంకటరావు పేర్కొన్నారు.

స్వమిత్వ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్ర మైన గుడ్లవల్లేరులో ఆక్రమణల తొలగింపులో భాగంగా స్వమిత్వ సర్వేను సంత రోడ్డులో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ఏజేఎల్ నరసింహారావు మాట్లాడుతూ మొదటి దశగా సర్వే నిర్వహించి మార్కింగ్ వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆక్రమణలకు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేస్తామని, ఆక్రమణలకు పాల్పడిన వారు వాటిని తొలగించకపోతే పంచాయతీ ఆధ్వర్యంలో తొలగింపు చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు.స్వమిత్వ అనేది గ్రామకంఠం భూములలో ఎటువంటి యాజమాన్య

ధ్రువీకరణ పత్రాలు లేకుండా నివసించే వారికి అత్యాధునిక సాంకేతికత ఉపయోగించి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీనా బేగం, ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సంఘటిత పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-గన్నవరం : సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటిత పోరాటాలే మార్గమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్. రమాదేవి అన్నారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో గన్నవరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గన్నవరం ప్రాజెక్ట్ కమిటీ మహాసభ జరిగింది. రమాదేవి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం అనేక పోరాటాలు చేసి కొన్ని సాధించుకుందామని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో మనకు అనేక వాగ్దానాలు ఇచ్చారని వాటిని అమలు కోసమే మళ్లీ సంఘ టిత పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పని భారం పెరుగుతుందనీ, దానికి అనుగుణంగా వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు. కొన్నిచోట్ల అంగన్వాడీలు రాజకీయ వేధింపులకు గురవుతున్నారని, అందరూ సంఘటితంగా ఉండి వారిని ఎదిరించాలన్నారు. ముఖ్యంగా అధికారులు కూడా అంగన్వాడీ కార్యకర్తలకు సహకారం నుంచి వారిపై పని ఒత్తిడి తగ్గించాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మాటలు తప్ప చేతల్లో అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు చెప్పిన మాటలు, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం లేదన్నారు.. ఈ సమావేశంలో సంఘ నాయకులు రమా, సిఐటియు నాయకులు తాతబ్బాయి, కడవకొల్లు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న రమాదేవి

ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందిస్తున్న ఎస్పీ

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హోంగార్డులకు అభినందనలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియా మక పరీక్షల్లో విజయం సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించగా వారందరిని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ప్రత్యేకంగా అభినందించారు. కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసం ద్వారా ఈ విజయాన్ని సాధించగలిగారని , హెూంగార్డ్స్ నుండి కానిస్టేబుల్ స్థాయి సాధించడం తమ తోటి వారికి స్ఫూర్తిదాయ కమని ఎస్పీ తెలిపారు. ఇతర హెూంగార్డ్స్ కూడా వారి లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించాలని సూచించారు.

6న అవనిగడ్డలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల ఆరో తేదీన ఆవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి కోరారు. కళాశాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా డిగ్రీ బి ఫార్మసీ పీజీ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు అర్హులన్నారు. ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ పూర్తి వివరాలను ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

పులిగడ్డలో డంపింగ్ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలోని పల్లెపాలెంలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డంపింగ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. శనివారం గ్రామ సర్పంచ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి బి అనిత ఆ ప్రాంతానికి వెళ్లి స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్ స్థలాన్ని ఎంపిక చేసి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ముళ్ళకంపలు పిచ్చి మొక్కలు చెత్తను తొలగించి జంగిల్ క్లియరెన్స్ చేశారు. డంపింగ్ యార్డ్‌కి అనుకూలంగా స్థలాన్ని తీర్చిదిద్దారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రభువు ప్రభాకర్ పాల్గొన్నారు

అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : దానాలన్నిటిలోకి అన్నదానం గొప్పదని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శనివారం మంటాడలోని అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దాత పామర్రు డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ కూటమి ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్ర మాలను ప్రవేశపె ట్టిందన్నారు. రైతుల మేలు కోసం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మంటాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, ఆలయ ఈవో సాయి నాగేశ్వరావు, ఆలయ సిబ్బంది పెద్దలు పాల్గొన్నారు.

వివాదాస్పద ఇంటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

నందిగామ : నందిగామ పట్టణంలో 11వ వార్డు నేతాజీ నగర్‌లో వివాదస్పదంగా మారిన ప్రభుత్వం కాలనీగా ఇచ్చిన ఇంటిని అధికారులు స్వాధీనం చేసుకుని పట్టాదారు హక్కు కలిగిన కుటుంబసభ్యులకు సమ న్యాయం చేయాలని కోరుతూ బాధితులు ఆ దూరి సుశీల, భాగ్యలక్ష్మి శనివారం నందిగామ తహశీల్దార్ సురేష్‌కు ఫిర్యాదు చేశారు. నేతాజీ నగర్‌లో సర్వే నెం.666/2లో 151 ప్లాట్ నెం.భూమి, కాలనీ ఇళ్లపై పూర్తిగా విచారణ చేసి కుటుంబ సభ్యులకు సరైన న్యాయం చేయాలని తహశీల్దార్ సురేష్‌కు మొరపెట్టుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగి కి ఎటువంటి సంబంధం లేదని, రిజిస్ట్రేషన్ చేయకుండా ఆపాలని, తమకు కోరారు. తమ తల్లి మరియమ్మ పేరు మీద పట్టా ఇచ్చారని, ఆమె వారసులకు సక్రమంగా న్యాయం చేయాలని కోరారు. తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి ఆక్రమించి అమ్ముకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పాఠశాలలో డివైఇఒ విచారణ

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో కెవిఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థుల ఆకతాయి పనులు, ఉపాధ్యాయుల ప్రవర్తనకు సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులు డివైఇఒకు ఇచ్చిన సమాచారం మేరకు ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. డివైఇఒ డి.సాంబశివరావు పాఠశాలలో సమావేశం నిర్వహించి విచారణ చేశారు. విద్యార్థుల నడవడిక పట్ల ఉపాధ్యాయులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలని లేదంటే తల్లిదండ్రులకు తెలియజేయాలని ఆ బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. చెడు నడతతో ఉన్న విద్యార్థులను వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో టీసీలు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని తల్లిదండ్రులు డివైఇఒ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే ఇప్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఎంఇఒ రవీంద్ర నాయక్ హెచ్ఎం కె.శైలజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నిమ్రా ఫార్మసీ కళాశాలలో శనివారం అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు స్పందించాల్సిన అంశంపై విద్యార్థులకు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే ఎలా స్పందించాలి, సమయస్ఫూర్తితో ఏ విధంగా వ్యవహరించాలో విద్యార్థిని విద్యార్థులకు ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా కంచికచర్ల ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ శివారెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలను ఉపయోగించి మంటలను ఆర్పే ప్రయత్నం చేయాలన్నారు. దగ్గరలో ఉన్న అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని, గాయపడ్డ వారిని వెంటనే ప్రథమ చికిత్స చేసి దూరంగా తీసుకువెళ్లాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జనార్ధన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ కృష్ణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు, పోషకాహారంపై శిక్షణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పీలు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లకు జిల్లాస్థాయి ఎర్లీ చైల్డ్ హుడ్ డెవలప్ మెంట్ శిక్షణ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ బీఎస్ కే జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ పిల్లలకు అవసరమైన వైద్య సేవలు, పోషకాహార మద్దతు, ఇతర అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు. సమాజంలో బాల్య అభివృద్ధికి, మద్దతు ఇచ్చే ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. 18 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించి, చికిత్స అందించాలన్నారు. శిశు వైద్యుడు డాక్టర్ రవి, ఇబ్రహీంపట్నం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్వీన్ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ ప్రారంభం

ప్రజాశక్తి - కంచికచర్ల : మండల కేంద్రమైన కంచికచర్లలో శనివారం నియోజక వర్గ స్థాయి అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథక అమలు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 30,216 మంది రైతు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున మొత్తం రూ.15.108 కోట్ల ఆర్థిక సహాయం అందించారు.

కృష్ణారెడ్డి దంపతులకు సత్కారం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : సిపిఎం సీనియర్ నాయకులు శనగల రామకృష్ణారెడ్డి దంపతులు తమ జీవితాలను ప్రజా సమస్యలపై పోరాటానికి అంకితం చేశారని ఆయన భూస్వాములకు వ్యతిరేకంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూ పంపిణీ చేసిన కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించారని సిపిఎం రాష్ట్ర నాయకులు బి.ఆర్.తులసి రావు అన్నారు. శనివారం ఎ.కొండూరులోని సుందరయ్య భవన్లో సిపిఎం సీనియర్ నాయకులు శనగల రామకృష్ణారెడ్డి సుభాషిని దంపతులకు సిపిఎం మండల కమిటీ అభినందన సభ నిర్వహించింది. సిపిఎం ఎ.కొండూరు మండల కార్యదర్శి పి.ఆనందరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్.తులసిరావు మాట్లాడుతూ కృష్ణారెడ్డి ఆయన సతీమణి సుభాషిని ఇరువురు భార్యాభర్తలు సిపిఎం నిర్వహించిన ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ మాట్లాడుతూ కృష్ణారెడ్డి ఈ ప్రాంతంలో సిపిఎం నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కమ్యూనిస్టులు సమాజమే తమ కుటుంబంగా భావిస్తారని ప్రజా సమస్యల పరిష్కారలే లక్ష్యంగా పనిచేశారన్నారు. కార్యక్రమానికి ముందు ప్రజానాట్యమండలి కళాకారులు పంబి వెంకటేశ్వరరావు సోమామోహన్‌రావు, ఆలీబాబా పలు గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డివి.ఆంజనేయులు, ఎం.నాగేంద్ర ప్రసాద్, మహిళా సంఘం నాయకురాలు ఎస్.కుమారి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, గంపలగూడెం విస్సన్నపేట మైలవరం మండలాల సిపిఎం కార్యదర్శులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి విస్సంపల్లి నాగరాజు చాట్ల సుధాకర్ సీనియర్ నాయకులు మాధవరెడ్డి ఆళ్లమిరెడ్డి జెట్టి వెంకటేశ్వరరావు ఆళ్ల ఉమాదేవితో పాటు సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కృష్ణారెడ్డి దంపతులను సన్మానిస్తున్న తులసీరావు, డివి.కృష్ణ, తదితర నాయకులు

ఆంధ్ర హాస్పిటల్లో ఉచితంగా పిల్లల గుండె ఆపరేషన్లు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆంధ్ర హాస్పిటల్ – హీలింగ్ లిటిల్ హార్ట్ యుకె.ఛారిటీ సంయుక్తంగా ఉచిత పిల్లల గుండె సర్జరీలను నిర్వహించినట్లు ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ పి. వి.రామారావు తెలిపారు. గవర్నర్ పేటలోని ఆంధ్ర హాస్పిటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. జూలై 25 నుండి ఆగస్టు 2 వరకు 11 మంది చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్.జగన్నాధ పెడియాట్రిక్స్ కార్డియాక్ సర్జన్ బెంగుళూరు ఆధ్వర్యంలో అత్యంత క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. గత పది ఏళ్లుగా పిల్లల సర్జరీలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నెలకు 50 నుండి 60 ఆపరేషన్లు చొప్పున ఏడాదికి 600 పిల్లల ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

'రమణీయం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : సమకాలీన సమస్యలపై సీనియర్ పాత్రికేయులు యేమినేని వెంకట రమణ రచించిన 'రమణీయం' పుస్తకావిష్కరణ శనివారం కొత్తపేట, కెబిఎన్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ప్రముఖ రచయిత జనసేన చీఫ్ విప్ డాక్టర్ ఎం.ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతులు శ్రీ కరుమారి దాసు తొలి ప్రతిని స్వీకరించి రచయిత రమణకు అభినందనలు తెలిపారు. ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ నారాయణ మాట్లాడుతూ యేమినేని వెంకట రమణ విద్యార్థి దశ నుంచి సామాజిక, రాజకీయ విషయాలపై సమగ్ర విశ్లేషణ చేశారన్నారు. అభ్యుదయ భావాలు కలిగిన రమణ మరెన్నో పుస్తకాలను రచించాలని ఆకాంక్షించారు. తన చుట్టూ ఎన్నో సంక్షోభాలున్నా, సవాళ్లు ఎదురైనా జర్నలిస్టు మిత్రుల సహకారంతో, అనేకమంది ప్రోద్భలంతో పుస్తకాన్ని పూర్తి చేశానని రమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఆకుల శ్రీనివాస్, ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాస్, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు చెవుల ఆంజనేయులు,సత్యనారాయణ, గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్ సూర్యారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

చిన్న పిల్లలకు టీకాలు అవసరం

బూస్టర్ డోస్ కీలకం - చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వి రఘురామ్ రెడ్డి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు, పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు, రఘురామ్ హాస్పిటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ వి.రఘురామిరెడ్డి చెప్పారు. చిన్న పిల్లల్లో టీకాలు అనే అంశంపై శనివారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీన పడుతుం దన్నారు. అందుకే పిల్లలకు నాలుగు, ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 6, 10, 14 వారాల్లో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుందన్నారు. పోలియో టీకాలు కూడా 6, 14 వారాల్లో పాక్షిక మోతాదుల్లో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయన్నారు. ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాల్లో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుందన్నారు. 4 నుండి 6 సంవత్సరాల వయస్సు అనువైనదని, వారు పాఠశాల వాతావరణం లోకి అడుగు పెడుతున్నప్పుడు, బూస్టర్ డోస్ ఈ ముఖ్యమైన అభివృద్ధి దశలో ఆరోగ్యంగా, చురుకుగా ఉండటానికి బాగా సిద్ధంగా ఉన్నారని నిర్ధారించు కోవడానికి సహాయపడుతుందని అన్నారు.

ఏసీ బస్సులు ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రయాణీకులు పలుమార్లు చేసిన విజ్ఞప్తులతో పాటు, తిరువూరు నుండి హైదరాబాద్‌కు ప్రైవేట్ బస్సుల పోటీ తీవ్రంగా ఉండటంతో రెండు ఇంద్ర ఏసీ బస్సులను తిరువూరు డిపోకు కేటాయించినట్లు ఆర్టీసీ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయానంద్ తెలిపారు. నూతన ఏసి బస్సులను ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు ఆర్టీసీ అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం మేరకు ఏపీ ఎస్ ఆర్టీసీ తిరు వూరు డిపో నుంచి దూరప్రాంతాలకు సర్వీసు లను నడుపుతున్నట్లు చెప్పారు. ఆక్యుపెన్సీ రేషియో ప్రామాణికంగా ఈ సర్వీసులు ఏర్పాటు చేస్తామన్నారు.

రైతుల పంట రుణం పెంపు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఈ ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పంట రుణాలు రెండు లక్షల లోపు ఉన్న రైతులందరికీ వారి పంట రుణాన్ని రెండు లక్షల వరకు పెంచుతున్నట్లుగా కొత్తగా వ్యవసాయ పంట రుణాన్ని తీసుకునే రైతులకు కూడా ఈ అవకాశం వర్తిస్తుందని యూనియన్ బ్యాంక్ రెడ్డిగూడెం బ్రాంచ్ మేనేజర్ రాజేష్ తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే ఉంటుందని కనుక ఆసక్తి, అమర్త్యులైన రైతులు త్వరపడి ఈ అవకాశం ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని అన్నేరావుపేట గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ ప్రశాంతి, గ్రామ టిడిపి అధ్యక్షులు దగాని వేణుబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు రమేష్ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మండల పరిధిలోని ఈలప్రోలు, మూలపాడు, కేతనకొండ గ్రామాల్లో శనివారం అన్నదాత సుఖీభవ పథకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతు ఖాతాలో మొదటి విడత రూ.7 వేలు జమ అవుతాయని, ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక సాయం అందుతుందని తహశీల్దార్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థికంగా మరింత భరోసా లభించనుందన్నారు. కౌలు రైతులకు కార్డుల జారీ పూర్తయ్యాక రెండు విడతల నిధులను కలిపి ఒకేసారి బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తారని చెప్పారు. కార్యక్రమాల్లో సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విస్సన్నపేట గ్రామ సభలో స్వామిత్వ కార్యక్రమం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభలో స్వామిత్వ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ ఈవో హరికృష్ణ కుమార్ వైసిపి నాయకులు నెక్కలపు కుటుంబరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వికలాంగ పింఛన్లు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వివిధ కారణాల వల్ల ఆగిపోయిన 308 వికలాంగుల పెన్షన్స్ నిమిత్తం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఎ మాట్లాడి శనివారం మధ్యాహ్నం నాటికి విడుదలయ్యేలా ఏర్పాటు చేశారు. ఆగిపోయిన 308 వికలాంగుల పెన్షన్‌లను శనివారం పంపిణీ చేశారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

బందరు కలెక్టరేట్‌లో...


అవనిగడ్డలో...

బందరులోని కృష్ణా విశ్వవిద్యాలయంలో...

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లిలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని వెంకయ్య విగ్రహానికి చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపిటీసీ పైడిపాముల స్వప్నలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యదర్శి పీవీ. మాధవేంద్రరావు, సానిటరీ ఇన్స్ పెక్టర్ సూర్యప్రసాద్, కూటమి నేతలు షేక్ నభీ ఘోరి, రావి చిట్టి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం** : ముస్తాబాద్ నవభారత్ హైస్కూల్‌లో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఇమామ్ పింగళి జీవిత విశేషాలను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా స్థానిక స్రవంతి ఉన్నత పాఠశాలలో 8,9,10 విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి బి.తన్మయి గ్రూప్, ద్వితీయ బహుమతి వై.యశ్వంత్ పవన్ గ్రూప్, తృతీయ బహుమతి డి.రేణుక గ్రూప్ వచ్చింది. వీరికి ఈ నెల అగష్టు 15వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని ప్రిన్సిపాల్ కొమ్మినేని.రామకృష్ణ తెలిపారు. **ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : స్వాతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య, రంగస్థల నటులు బళ్ళారి రాఘవ చేసిన సేవలు స్మరించుకోవడం మన బాధ్యత అని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ పేర్కొన్నారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, ప్రముఖ రంగస్థల నటులు బళ్ళారి రాఘవ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, రాష్ట్ర ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని పూలమాలలు, పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్ పలువురు రైతులు పాల్గొన్నారు. అలాగే త్రివర్ణ ప్రతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య అని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరావు అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయా ఆవరణలో ఘనంగా పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : గాంధీ క్షేత్రం వద్ద వెంకయ్య విగ్రహానికి ఎమ్మెల్యే బుద్ద ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనప రెడ్డి చంద్రశేఖర్, కూటమి నాయకులు ఎలవర్తి చిన్న, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ చింతలపూడి బాలు, మాజీ సర్పంచులు నలకుర్తి పద్మ రాజు, పాల్గొన్నారు. అలాగే అవనిగడ్డ టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్నార్టై బొబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావులు పింగళి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కర్ర సుధాకర్, పర్చూ రీ దుర్గాప్రసాద్, మండలి రామ్మోహన్రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్** : జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతి వేడుకలను కృష్ణా విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం వద్ద పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన సభలో విద్యార్థులు భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష ఫిజికల్ డైరెక్టర్ గోపి, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

వైసిపి నాయకుల ఆరోపణలు నిరాధారం : జనసేన

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో ప్రతిపక్ష నేతల నిరాధార ఆరోపణలను జనసేన పార్టీ నాయకులు ఖండించారు. శనివారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులు, నీటి సంఘాల అధ్యక్షులు, స్థానిక సంస్థల నాయకులు మాట్లాడుతూ అరిసేపల్లి సొసైటీకి గడచిన ప్రభుత్వ పాలనలో లైసెన్స్ కూడా కేటాయించకుండా ఎరువులు అందుబాటులో లేవనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలవరాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసిన వైసిపి నాయకులకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. జనసేన పార్టి నగర అధ్యక్షులు గడ్డంరాజు, మండల పార్టీ అధ్యక్షులు గళ్ళా తిమోతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిల్లంకుర్తి పిచ్చేశ్వరరావు, నెలకుర్రు సర్పంచ్ నరేష్ పాల్గొన్నారు.

కాల్వలకు సాగునీరు విడుదల చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలువకు, అనుబంధ కాలువలకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లో ధర్నా నిర్వహించి మాట్లాడారు. వరిపొలాలకు నీరందక ఎండిపో తున్నాయని అన్నారు. ఇప్పటికే రైతులు, కౌలు రైతులు వరి పొలాలకు వేలాది రూపాయలు ఖర్చు చేశారని, ప్రభుత్వ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బంటుమిల్లి మెయిన్ కాలువకు ,అనుబంధ కాలువలకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేసి వరి పొలాలను కాపాలని కోరారు. బంటుమిల్లి, కత్తివెన్ను మండల రైతుసంఘం అధ్యక్షులు మలిశెట్టి శివరాం ప్రసాద్, పట్టపు ఏసుబాబు, రైతుసంఘం నాయకులు నల్లగంచు సత్యనారాయణ, రాయపురెడ్డి జోజి బాబు, నల్లగంచు వెంకట్రావు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : భారత దేశానికి రైతే వెన్ను ముకని, పంటల సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం అందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొ న్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శి లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని


అవనిగడ్డలో చెక్కు అందిస్తున్న ఎంఎల్ఎ

లాంచనంగా ప్రారంభించి 46.85 లక్షల రైతు కుటుంబాలకు 2,342.92 కోట్ల రూపాయలను విడుదల చేసిన సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో మచిలీపట్నం నియోజకవర్గానికి చెందిన 7,526 రైతు కుటుంబాలకు 5.21 కోట్ల రూపాయల మెగా బ్యాంకు చెక్కును రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ సూపర్ 6 కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ విజయవంతంగా అమలు చేస్తోంద న్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వ రరావు, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, ఏవో హరిక, స్థానిక నాయకులు లంకె శేషగిరి, తిమోతి, పలువురు రైతులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, గుడ్లవల్లేరు** : రైతులకు పెట్టుబడి సాయం కొరకు అందజేసే అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమాన్నిశనివారం నియోజకవర్గ స్థాయిలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు లయన్స్ సేవా భవనం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవికుమార్ , జనసేన పార్టీ నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, వాసే మురళి,సాయిన పుష్పవతి, ఏవో లోయ సునీల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : రైతే దేశానికి సౌభాగ్యం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ద ప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డ రెవెన్యూ హాలులో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం- మొదటి విడత లబ్ధి పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 29,718 మంది రైతులకు 20 కోట్ల 80 లక్షల 26,000 లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు సరఫరా చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు సరఫరా చేయాలని మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పురిటి గడ్డ సొసైటిని సందర్శించి ఎరువులు, డీఏపీ నిల్వలు, పంపిణీపై విచారించారు. నిల్వలు తక్కువగా ఉండటం వలన ఎకరానికి కార్యకర్త యూరియా ఇస్తున్నట్లు కార్య దర్శి నాగేశ్వరావు తెలిపారు. సోమ మంగళ వారాలలో మరో రోడ్డు వస్తుందని పూర్తిస్థాయిలో రైతులకు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ఎరువులు కొరత లేకుండా పూర్తిస్థాయిలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందని అన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం లో దాదాపుగా అన్ని సొసైటీలలో ఇదే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు మారకుంటే రైతు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, నడకుదురు సర్పంచ్ సురేష్ బాబు, ఎంపిటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకనాథ్ పాల్గొన్నారు

మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామపంచాయతీ పరిధిలో మరుగుదొడ్లను నిర్మించుకునేవారు మీ పరిధిలోని సచివాలయాలలో అప్లికేషన్లు పెట్టుకోవచ్చని కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైని అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైని పాత్రికేయులతో మాట్లాడుతూ అర్హులైన వారు సచివాలయాల్లో అప్లికేషన్లు పెట్టుకోవచ్చని, ఒక్కొక్క మరుగుదొడ్డికి 15 వేల రూపాయలు ఇస్తున్నట్లు వెల్లడించారు.

లక్ష్యసాధనకు శ్రమించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థి దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించేందుకు పట్టుదలతో కృషిచేయాలని న్యాయశాస్త్ర ప్రొఫెసర్, మానవత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రియాజ్ బాషా అన్నారు. ఏజీఅండ్ఎస్ఎస్ కళాశాల సర్టోత్సవం పురస్కరించుకుని కళాశాల కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరియర్ పై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు కెరీర్ పై వివరించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఎలా సాధించాలో సూచించారు. పినమాల నాగకుమార్, ప్రిన్సిపాల్ శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, అనిల్ కుమార్, గిరి ప్రసాద్, కిషోర్ పాల్గొని పలు సూచనలు చేశారు.

నందివాడ మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -నందివాడ : మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షులు పెయ్యల ఆదాము అధ్యక్షతన ఎంపీడీవో పి.మల్లేశ్వరి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ఎంపిటీసీ సభ్యులు గతంలో తెలిపిన సమస్యలు ఎంతవరకు పరిష్కారమయ్యాయి అని అధికారులను అడిగారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఈ మూడు నెలల కాలంలో వారి వారి శాఖల పరంగా జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి కందుల దుర్గాకుమారి, వైస్ ఎంపీపీలు వ్యవసాయ అధికారి ఏపీవోలు వివిధ శాఖల అధికారులు ఎంపిటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి మృతికి నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : ఎస్ఎఫ్ఐ గుడివాడ మండల కార్యదర్శి నాగేంద్రబాబు తల్లి వెలమల పద్మావతి గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. పద్మావతి భౌతికకాయం వద్ద ప్రజా సంఘాలన్నీ కలిసి నివాళులర్పించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు పి.రజని, ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా అధ్యక్షు, కార్యదర్శులు ఈ ప్రేమ్.కుమార్,ఎస్.సమరం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.కొండ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సలీంలు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

గిరిజన న్యాయ జాగృతి కీలక మైలురాయి

నల్సా సంవాద్‌తో ఆదివాసీల జీవితాల్లో వెలుగులు - హైకోర్టు న్యాయమూర్తి రవినాథ్ తిల్హారీ

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (ఎస్ఎల్ఎస్ఎ) చరిత్రలో గిరిజన న్యాయ జాగృతి కీలక మైలురాయని, నల్సా సంవాద్ పథకంతో ఆదివాసీల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ రవినాథ్ తిల్హారీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, కృష్ణా జిల్లా న్యాయసేవాధి కార సంస్థ, ఎన్‌టిఆర్ జిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఎ.కొండూరు మండలం, గోపాలపురంలోని ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో గిరిజన న్యాయ జాగృతి పేరుతో కొత్త మాడ్యూల్ న్యాయ సేవల శిబిరం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ రవినాథ్ తిల్హా రీ మాట్లాడుతూ నల్సా సంవాద్ పథకం-2025 ప్రయోజనాలు, లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు, గిరిజనుల సాధికారతకు దోహదం చేస్తాయన్నారు. ఎలాంటి వివక్షకు తావులేకుండా గిరిజనుల హక్కుల పరిరక్షణలో పారా లీగల్ వాలంటీర్లు, ప్యానెల్ న్యాయవాదులు కీలకపాత్ర పోషించనున్నారన్నారు. కృష్ణా డిఎల్ఎస్ఎ ఛైర్ పర్సన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ జి.గోపి మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజలను అను సంధానిస్తూ రాష్ట్ర, జిల్లా న్యాయసేవాధి కార సంస్థలు సేవలందిస్తున్నాయన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో గిరిజనులను జాగృతం చేసి వారి సమగ్రాభివృద్ధికి ఉపయోగపడే ఇదొక గొప్ప కార్యక్ర మం అని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. అటవీ హక్కుల చట్టం, 2006 కింద ఎస్‌టీ రైతులకు 434 ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలకు గాను 684 ఎకరాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వ్యవసాయం, ఉద్యాన, విభిన్న ప్రతిభావంతులు, మైనారిటీ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జస్టిస్ రవినాథ్ తిల్హారీ అధికారులతో కలిసి పరిశీలించారు.

చెక్ లు అందజేత

ఎ.కొండూరు మండలంలోని 32 స్వయం సహా యక సంఘాలకు బ్యాంకు లింకేజీ (2025-26 జులై)కి సంబంధించి రూ.4.70 కోట్ల చెక్‌ను అందించారు. అదేవిధంగా 32 మంది ఎంటర్ ప్రెన్యూర్లకు స్త్రీనిధి మహిళా బ్యాంకు ద్వారా రూ.30 లక్షల చెక్‌ను, నవోదయం 2.0 కార్యక్రమంతో 15 కుటుంబాలకు జీవనోపాధి కోసం రూ.10 లక్షల సీఎస్ఆర్ నిధుల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎస్ఎల్ఎస్ఎ మెంబర్ సెక్ర టరీ బిఎస్‌వి హిమబిందు, డిప్యూటీ సెక్రటరీ హెచ్.అమర రంగేశ్వరరావు, డిఎల్ఎస్ఎ కార్యదర్శి, సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) కెవి.రామ కృష్ణయ్య, తిరువూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ వెంకటరెడ్డి, డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, ఆర్‌డీవో కె.మాధురి హాజరయ్యారు.

విద్యార్థుల ప్రదర్శన స్టాళ్లను చూస్తున్న దృశ్యం

వృద్ధుల నేత్ర సంరక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : తాడిగడపలోని ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ వద్ద నున్న ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్యశాలలో కె.సూర్యనారాయణమ్మ, డాక్టర్ కె.వి.ప్రసాద్ పేరిట వృద్ధుల నేత్ర సంరక్షణా కేంద్రం శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కాసరనేని దమయంతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎల్‌విపిఇఐ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జిఎన్.రావు, వృద్ధుల నేత్ర సంరక్షా కేంద్రం నెట్‌వర్క్ ఇన్‌చార్జ్ డాక్టర్ అవినాష్ పతంగే ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్యశాల విజయవాడ క్యాంపస్ హెడ్ డాక్టర్ అనసువా కపూర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వృద్ధుల సేవా కేంద్రం విశాఖపట్నంలోని సంధ్యా మెరైన్స్ సామాజిక సేవా బాధ్యత (సిఎస్ఆర్) ప్రేరణగా అందిస్తున్న మద్దతుతో సేవలు అందిస్తుందని చెప్పారు. వృద్ధులకు సానుకూల మౌలిక వసతులు, శిక్షణ పొందిన నిపుణులు, టెలికన్సల్టేషన్, ఇంటి వద్దనే స్క్రీనింగ్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభా సంఖ్యకు అవసరమైన సేవలు అందిస్తుందన్నారు. సంధ్యా మెరైన్స్ లిమిటెడ్ ఉదార స్వభావంతో స్థాపించబడిన ఈ కేంద్రం, భారతదేశంలో పెరుగుతున్న వృద్ధుల జనాభా నేత్ర ఆరోగ్యం, మొత్తం శ్రేయస్సుకు అంకితభావంతో పనిచేస్తుందన్నారు. వృద్ధుల నేత్ర సంరక్షణా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి దాతల కుటుంబం సంధ్యా మెరైన్స్ లిమిటెడ్ యజమాని ఆనంద్ కుమార్ కొంద్రగుంట, వారి తండ్రి డాక్టర్ కె.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

ఇన్‌స్టామార్ట్‌తో నిమిషాల్లో ఇంటికి డెలివరీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ కొనుగోలు విధానంలో ఇన్‌స్టామార్ట్ వేగంగా కలిసిపోయింది. అని సేవలను మరింత విస్తృతం చేయనున్నట్లు సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి డి.ప్రసాద్ బాబు తెలిపారు. నగరంలోని ఎం.జి.రోడ్ సంస్థ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు., కాలానుగుణ స్థానిక ఉత్పత్తుల నుండి ప్రీమియం రోజువారీ నిత్యావసర వస్తువుల వరకు రికార్డు సమయంలో డెలివరీలను అందిస్తోందని తెలిపారు. వేలాది మంది విజయవాడ ప్రజలు ఇన్‌స్టామార్ట్ వైపు మొగ్గు చూపుతున్నారని, సగటున కేవలం 12 నిమిషాల్లో తమకు ఇష్టమైన ఉత్పత్తులను డెలివరీ చేయడం వల్ల సాటిలేని సౌలభ్యాన్ని పొందుతున్నారని తెలిపారు. ఆరు నెలలుగా, నగరంలోని టాప్ ఆర్డర్‌లు ప్రధానమైన ఆహార పదార్థాలు, ప్రాంతీయ ఇష్టమైన వాటి యొక్క డైనమిక్ మిశ్రమాన్ని ప్రదర్శించాయి అన్నారు., పాలు, ఉల్లిపాయలు, టమోటాలు, నూనెలు, పచ్చిమిర్చి, శీతల పానీయాలు, బంగాళాదుంపలు, పెరుగు ప్యాక్‌లో అగ్రస్థానంలో ఉన్నాయి అన్నారు.. నూనెలు, ఉల్లిపాయలు వంటి నిత్యావసర వస్తువులు, తక్షణ నూడుల్స్, వంటి ఆహ్లాదకరమైన వస్తువుల కొనుగోలులో స్పష్టమైన పెరుగుదల కనిపిస్తుందని తెలిపారు.

యువ ఆవిష్కర్తలకు సామ్‌సంగ్ అవకాశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, మారుమూల ప్రాంతాల నుండి యువ ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడానికి, సామ్‌సంగ్ ఫర్ టుమారో పేరుతో వినూత్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి చవాన్ తెలిపారు. నగరంలోని శాంసంగ్ స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వ ప్రధాన చొరవ స్టార్టప్ ఇండియాతో ఒక వ్యూహాత్మక అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు తెలిపారు. ఈ ఒప్పందం సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో, స్టార్టప్ ఇండియా ఇంక్యుబేషన్, మెంటర్‌షిప్, విధాన మద్దతు బలమైన జాతీయ పర్యావరణ వ్యవస్థను మిళితం చేస్తుందన్నారు. మౌలిక సదుపాయాలు, నిపుణుల మార్గదర్శకత్వం, మార్కెట్ లింకేజీలు, నిధుల అవకాశాలను అందించడం ద్వారా ముఖ్యంగా ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాల నుండి అధిక సామర్థ్యం గల ప్రతిభను గుర్తించి పెంపొందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యమని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న 'మట్టి మనిషి'

మట్టి మనిషి నాటికలోని ఓ సన్నివేశం

విజయవాడ : తెలుగు నాట సుప్రసిద్ధ రచయిత వాసిరెడ్డి సీతాదేవి రచనల్లో తలమానికంగా నిలిచిన నవల మట్టిమనిషి అయితే దానిని అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ నాటిక రూపంలో మలచగా రెండు తెలుగు రాష్ట్రాల్లో గొప్పగా ప్రాచుర్యం పొందిన నాటిక శనివారం సాయంత్రం స్థానిక ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో ప్రదర్శించారు. మాస్టర్ పీస్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్ కాలమ్‌లో ప్రస్తావించిన నన్నయ్య కాలం నాటి నుండి నేటి వరకు వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యంలో వచ్చిన గొప్ప రచనల్లో మట్టి మనిషి నవల 13 వ స్థానంలో నిలిచిందని, భూమికి రైతుకు మధ్య ఉన్న పేగు బంధం, అది తెగిపోతే ఉత్పత్తి సాధనం ఆయిన భూమి వ్యాపార సాధనంగా మారిపోతే సంభవించే పరిణామాలు సమస్త విలువల్ని దెబ్బతీసే వ్యవస్థ నగ్న రూపాన్ని ఈ నాటికలో కనిపిస్తుంది. ఈ నవల తొలిసారిగా 1970 లో ఆంధ్రప్రభ దినపత్రికలో సీరియల్‌గా ప్రచురించగా, తర్వాత రోజుల్లో నవలగా తీసుకుని వచ్చామని, ఈ నాటికకు హైదారాబాద్‌కు చెందిన మిత్రా క్రియేషన్స్ బృందం నటించగా, ఎస్ఎం బాషా దర్శకత్వం వహించారు. సినీ రచయిత సుద్దాల అశోక్ తేజ సహకారం అందించారని అరసం రాష్ట ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ వివరించారు. అరసంతో జాషువా సాంస్కృతిక వేదిక కృష్ణవేణి క్రియేషన్స్, ఫొటో ఇండియా, అరవింద ఆర్ట్స్, పాటు వివిధ సాహితీ సాంస్కృతిక సంఘాల సమన్వయంతో ప్రదర్శిస్తున్నామని వివరించారు. నాటికను అభిమానుల కోరిక మేరకు ఆదివారం సాయంత్రం ఎంబి భవనంలోనూ, సోమవారం ఏలూరులో ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు, సాహిత్య రంగ ప్రముఖులు చుక్కపల్లి అరుణ కుమార్, పి.మధు, పిన్నమనేని మురళీ కృష్ణ, కొప్పర్తి రాంబాబు, పరుచూరి అజయ్ కుమార్, మోతుకూరి అరుణ కుమార్, గుండు నారాయణ, ఎమ్ సి దాసు, బి జయప్రకాష్, పి చంద్రా నాయక్, జమీందారు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

5న ధర్నా జయప్రదం చేయాలని సిపిఎం పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు, సర్ చార్జీల పేరిట ఇప్పటికే ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం ఇవేమి చాలదన్నట్టు స్మార్ట్ మీటర్ల బిగింపు తో ప్రజలకు ఉరితాళ్లు బిగిస్తుందని సిపిఎం లీడర్ బి సత్యబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొత్తపేట కొండ ప్రాంత ప్రజలు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకించాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం కార్పొరేటర్ బి సత్యబాబు, సిఐటీయూ నగర అధ్యక్షులు జ్యోతిబస్ మాట్లాడుతూ 5న రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలోయూనియన్ నాయకులు సాంబశివ,శివ, వెంకటేశ్వరరావు, ప్రసాదు, లక్ష్మీ, దుర్గ, భవాని తదితరులు పాల్గొన్నారు. 50వ డివిజన్ మహంతిపురం ప్రాంతంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ట్రూ అప్ చార్జీలు ఎత్తివేయాలని, ఆదాని స్మార్ట్ మీటర్ల దోపిడి ఆపాలని కోరుతూ స్థానిక మహిళలు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బి.సత్య బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వజీద్ ఎండి, ఏ రాణి పాల్గొన్నారు. **విజయవాడ రూరల్ :** స్మార్ట్ మీటర్ల ద్వారా జనాన్ని దోచేది అదానీ బొక్కసాన్ని నింపడానికేనని సీపీఐ(ఎం) ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యుడు ఎ.వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని పి.నైనవరంలో స్మార్ట్ మీటర్ల బాగోతాన్ని ఎండగడుతూ ప్రజల సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. మండల కార్యదర్శి మాతంగి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. **రెడ్డిగూడెం :** విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు రద్దు చేయాలని, సర్దుబాటు చార్జీలు, విద్యుత్ సర్ చార్జీలు ఎత్తివేయాలని కోరుతూ రెడ్డి గూడెం మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. మండల పరిధిలోని నాగులూరు నుంచి రెడ్డిగూడెం మీదుగా కూనపరాజుపర్వ వరకు ఆ పార్టీ శ్రేణులు గ్రామ గ్రామానికి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగులూరు, రెడ్డిగూడెం, కూనపరాజుపర్వ గ్రామాల్లో బహిరంగ సభలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ఆంజనేయులు మాట్లాడారు. ఈ సందర్భంగా కూనపరాజుపర్వ గ్రామంలో సిపిఎం శాఖా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిపిఎం స్థూపాన్ని ప్రారంభించారు. స్మార్ట్ మీటర్ల వల్ల పెరిగే విద్యుత్ భారాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. **గంపలగూడెం :** ఈ నెల 5న రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న విద్యుత్‌పై ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామిరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం సంబంధిత కరపత్రాలను గంపలగూడెం తోటమాలలో పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో కరెంటు ఛార్జీలు పెంచమంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అమలు చేస్తున్న ట్రూ ఆఫ్ చార్జీలు, అదనపు కరెంట్ బిల్లులు, స్మార్ట్ మీటర్ల నియామకం తదితర అంశాలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 5న జరగనున్న ఆందోళనలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు, గుంటుపల్లి వీరభద్రం, మల్లవరపు కుటుంబరావు, బండి వీరబాబు, మీసాల గోపి, నాళ్ళ సత్యంబాబు, శివరామ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

విజయవాడ రూరల్‌లో ఆందోళన

విజయవాడ : స్మార్ట్ మీటర్లు మా ఇళ్ళకు పెట్ట వద్దంటూ రాజీవ్ నగర్‌లోని మహిళలు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నగర కమిటీ సభ్యులు జి.ఝాన్సీ, పి.సాంబిరెడ్డి, అమ్ములు, నిర్మల, మల్లేశ్వరి, పార్వతి, వరలక్ష్మి పాల్గొన్నారు. కరెంటుస్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ దేవి నగర్ అపార్ట్మెంట్ వాసులు స్వతంత్రంగా ముందుకు వచ్చి కరెంట్ స్మార్ట్ మీటర్లు వద్దని నిరసన తెలుపుతున్నారు. అపార్ట్‌మెంట్ సెక్రటరీ సుభాని మాజీ సెక్రటరీ లక్ష్మీ, ప్రెసిడెంట్ సాయిబాబా, మునిరా బేగం, కమలాకర్, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలోని రాజీవ్ నగర్‌లో ప్రచారం...

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.